## నేడు అమ్మపల్లి దేవాలయం వద్ద బతుకమ్మ వేడుకలు


మాజీ జడ్పీటీసీ తన్విరాజు

శంషాబాద్ రూరల్, అక్టోబర్ 6 : నేడు అమ్మపల్లి దేవాలయం వద్ద బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తున్నట్లు శంషాబాద్ మాజీ జడ్పీటీసీ నీరటి తన్విరాజు తెలిపారు. తెలంగాణలో పూలను పూజించే పండుగ బతుకమ్మకు ప్రపంచ వ్యాప్తంగా మంచి గుర్తింపు ఉందన్నారు. తెలంగాణ ఆడబిడ్డల బతుకమ్మ వేడుకలు సోమవారం సాయంత్రం 4 గంటలకు అమ్మపల్లి దేవాలయం ఎదుట నిర్వహిస్తున్నట్లు వివరించారు. బతుకమ్మ వేడుకలకు ముఖ్యఅతిథిగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ హాజరౌతరని తెలిపారు. మండలంలోని మహిళలు, ఉద్యోగులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## పొన్న వాహనంపై..వేంకటేశ్వరుడు



శ్రీనగర్ కాలనీలోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం నవాహ్నిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం శ్రీవారికి భక్తిశ్రద్ధలతో పొన్న వాహన సేవ నిర్వహించారు. స్వామవారిని పొన్నవాహనంపై మాడవీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీనివాస శర్మతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

– బంజారాహిల్స్, అక్టోబర్ 6

## నూతన కార్యవర్గం ఎన్నిక



సమావేశంలో మాట్లాడుతున్న నరేశ్ కుమార్

ఖైరతాబాద్, అక్టోబర్ 6 : తెలంగాణ ఫ్లెక్స్ ప్రింటర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం సాయంత్రం ప్రకటించారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా నరేశ్‌కుమార్, వేణుగోపాల్ కోట్ల, ఉపాధ్యక్షులుగా ఎ. శ్రీనివాస్, కోశాధికారిగా ఖదీర్, సంయుక్త కార్యదర్శి వాసు, కార్యవర్గ సభ్యులుగా ప్రసాద అలీముద్దీన్, కొండా రాజు, బి. రాజులు ఎన్నికయ్యారు. నరేశ్ కుమార్ మాట్లాడుతూ ఈ రంగంపై ఆధారపడ్డ కార్మికులకు నైపుణ్యాభివృద్ధి, ఆధునిక పద్ధతులపై అవగాహన కల్పిస్తామన్నారు.

# ఆదమరిస్తే అనంతలోకాలకే..!


లక్ష్మిగూడ బృందావన్ కాలనీలో విద్యుత్ ఘాతానికి మృతి చెందిన మూగజీవి (ఫైల్)

- ప్రమాదభరితంగా కంచెలేని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్
- ఎన్నిసార్లుమొరపెట్టుకున్నా కన్నెత్తిచూడని వైనం
- చిన్నపిల్లలను బయటకు పంపలేని పరిస్థితి
- అధికారుల నిర్లక్ష్యానికి బలవుతున్న మూగ జీవాలు
- ఆవేదన చెందుతున్న స్థానికులు
- ఇప్పటికైనా పట్టించుకోవాలని వేడుకోలు

మైలార్‌దేవ్‌పల్లి, అక్టోబర్ 6: జనావాసాల మధ్య ఎలాంటి రక్షణ లేకుండా ప్రమాదభరితంగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల కారణంగా అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు బిక్కుబిక్కుమంటూ బతుకాల్సిన పరిస్థితి నెలకొంది. అయినప్పటికీ అధికారులు పట్టించు కున్నపాపాన పోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**గతంలో ప్రమాదాలు జరిగినా..**

గతంలో ప్రమాదాలు జరిగినా కూడా అధికారుల్లో చలనం రావడం లేదు. గతంలో ఒక ఆవు మేతకోసం వచ్చి విద్యుదాఘాతానికి గురై మరణించింది. అయినా అధికారులు చర్యలు తీసుకోలేదు. బస్తీలు, కాలనీల్లో ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాచేసేటప్పుడు మూగజీవాలకు అందనంత ఎత్తులో ఏర్పాటు చేయాల్సి ఉన్నపట్టికీ, నేలపైనే ఏర్పాటు చేయడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనమని పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటికి ఎలాంటి రక్షణ కంచెలు, దిమ్మెలు ఏర్పాటు చేయకపోవడంతో వారంలో 2–4 సార్లు అనేక మూగ జీవాలు ఈ ట్రాన్స్‌ఫార్మర్ల తాకిడికి బలవుతున్నాయన్నారు. అసలే వర్షాకాలం కావడంతో ఈ ప్రమాదాల సంఖ్య మరింత జఠిలమవుతుందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జనావాసాల మధ్యలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల వల్ల జరిగే ప్రమాదాలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా స్పందించకుండా చోద్యం చూస్తున్నారని ఆరోపించారు.

**రహదారుల పక్కనే...**

మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని లక్ష్మిగూడ, కాటేదాన్, మధుబన్ కాలనీ తదితర ప్రాంతాల్లోని రహదారుల పక్కనే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాదభరితంగా ఉన్నాయి. ఈ ట్రాన్స్‌ఫార్మర్ల పక్కన మొలిచే మొక్కలు తినేందుకు మూగ జీవాలు వాటి వద్దకు వెళ్లి మృత్యువాత పడుతున్నాయని అన్నారు. స్థానికంగా చిన్నారులు సైతం విద్యుత్ షాక్‌గు గురైన సంఘటనలు ఉన్నాయని తెలిపారు. అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాపోతున్నారు. రోడ్డు పక్కన కేవలం నేలపైనే ట్రాన్స్‌ఫార్మర్ ఉండటం కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయని వెల్లడించారు. ఎన్నిసార్లు విద్యుత్ శాఖ అధికారులకు సమస్యలను విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం చేశారు. ఇప్పటికైనా అధికారులు పట్టించుకొని చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

**మూగజీవాలు బలిఅవుతున్నాయి**

దిమ్మెలు, కంచెలు ఏర్పాటు చేయకుండా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు కారణంగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. వీటిని నివారించేందుకు అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో మూగజీవాలు మేతకోసం వెళ్లి మృత్యువాత పడుతున్నాయి. చిన్నపిల్లను బయటకు పంపలేని పరిస్థితి. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలి.

– విజయలక్ష్మి, స్థానికురాలు

## బీఐఎస్ ఆధ్వర్యంలో రన్ ఫర్ క్వాలిటీ


రన్‌ను ప్రారంభిస్తున్న ఎంపీ ఈటల రాజేందర్

ఖైరతాబాద్, అక్టోబర్ 6 : బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) ఆధ్వర్యంలో ఆదివారం ఐమాక్స్ థియేటర్ రోడ్ వద్ద 'రన్ ఫర్ క్వాలిటీ' పేరుతో రన్ ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా ఎంపీ ఈటల రాజేందర్ హాజరై బీఐఎస్ హైదరాబాద్ శాఖాదిపతి పీవీ శ్రీకాంత్, జాయింట్ డైరెక్టర్లు సుజాత, తన్నీరు రాకేశ్‌తో కలి రన్‌ను ప్రారంబించారు. ఈ రన్ నెక్లెస్‌రోడ్‌లోని జలవిహార్ వరకు కొనసాగింది. ఈటల మాట్లాడుతూ.. భారతదేశంలో నాణ్యతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతుందన్నారు. ప్రస్తుతం నిర్మాణంలో చర్లపల్లి టర్మినల్ రైల్వే స్టేషన్, వందే భారత్, దేశ వ్యాప్తంగా నిర్మిస్తున్న ఎక్స్‌ప్రెస్ రహదారులు ఇందుకు నిదర్శనమన్నారు. బీఐఎస్ సెక్షన్ ఆఫీసర్ వనజమూర్తి, ఎస్పీవో అభిసాయి పాల్గొన్నారు.


రన్‌లో పాల్గొన్న బీఐఎస్ ఉద్యోగులు, యువతీయువకులు

# ఫుట్‌ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేయాలి


ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న సుల్తాన్‌పల్లి మాజీ సర్పంచ్ దండు ఇస్తారి, తదితరులు

శంషాబాద్ రూరల్, అక్టోబర్ 6 : హైదరాబాద్–బెంగుళూరు జాతీయ రహదారిలో శంషాబాద్‌లోని తొండుపల్లి గ్రామం వద్ద ఫుట్‌ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేయాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ.. తొండుపల్లి గ్రామం జాతీయ రహదారికి ఇరువైపుల ఉండటింతో ప్రజలు రోడ్డు దాటేందుకు ఇబ్బందులు పడుతున్నారని అ న్నారు. వారి ఇబ్బందులను తొలగించేందుకు తక్షణమే నిధులు మంజూరు చేయించి ఫుట్‌ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే ప్రజల ఇబ్బందులను పరిష్కారం చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చిన్నట్లు తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మారెడ్డి, నాయకులు పారేపల్లి శ్రీనివాస్‌గౌడ్, పెదిరిపాటి ప్రవీణ్‌గౌడ్, మురళీగౌడ్, పెంటయ్య, నాయకులు ఉన్నారు.

**సీసీరోడ్డు మంజూరు చేయాలి..**

ఈద్గాకు సీసీరోడ్డు మంజూరు చేయాలని కోరుతూ ఆదివారం మండలంలోని సుల్తాన్‌పల్లి గ్రామ మాజీ సర్పంచ్ దండుఇస్తారి ఆధ్వర్యంలో మైనార్టీలు ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఇస్తారి మాట్లాడుతూ.. శంషాబాద్ మండలంలోని సుల్తాన్‌పల్లి గ్రామంలోని ఈద్గాకు రోడ్డు సౌకర్యం లేకపోవడంతో మైనార్టీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారి ఇబ్బందులను గుర్తించి సీసీరోడ్డు మంజూరు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌ను కలిసి వినతి పత్రం అందజేశామని చెప్పారు. అయన సానుకులంగా స్పందించిన్నట్లు తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో నాయకులు ఎల్గని ప్రభాకర్‌గౌడ్, మల్లికార్జున్, సిద్ధిఖ్, మైలారం రాజు, పాండురంగారెడ్డి, శివగౌడ్, బీష్మగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గాండ్లకు కేటాయించిన భూమిని అభివృద్ధి చేస్తాం


సమావేశంలో మాట్లాడుతున్న రామకృష్ణయ్య

ఖైరతాబాద్,అక్టోబర్ 6: కోకాపేటలో గత ప్రభుత్వం అఖిల గాండ్ల తేలికుల సంఘానికి కేటాయించిన భూమిని అభివృద్ధి చేస్తామని అఖిల గాండ్ల తేలికుల దేవ తెలకుల సంక్షేమ సంఘం కన్వీనర్ పాలూరి రామకృష్ణయ్య తెలిపారు. లక్డీకాపూల్‌లోని సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సదరు భూమిలో విద్యార్థుల కోసం ఇంటర్నీడియెట్ కళాశాల, కో ఆపరేటివ్ బ్యాంకు నిర్మాణంతోపాటు ఇతర అవసరాలకు వినియోగిస్తామన్నారు. గాండ్ల కుల సంఘాల్లో ఒక్కో సంఘం తరపున ముగ్గురు ప్రతినిధులను ఎన్నుకొని వారి భాగస్వామ్యంతో ముందుకు సాగుతామన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ గాండ్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు జూపల్లి నరేశ్, గాండ్ల తేలికుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు ఉమామహేశ్వర్ రావు, కిషన్, బాబురావు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్‌క్లబ్‌లో బతుకమ్మ సంబురం


బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మంత్రి సీతక్క, ప్రెస్‌క్లబ్ కార్యవర్గం

- హాజరైన మంత్రి సీతక్క

ఖైరతాబాద్/ బండ్లగూడ, అక్టోబర్ 6 : తెలంగాణ పూల పండుగ బతుకమ్మ సంబురాలు ప్రెస్‌క్లబ్ వేదికగా ఆదివారం సాయంత్రం వేడుకగా జరిగాయి. హైదరాబాద్ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, మహిళా జర్నలిస్టులు, ప్రెస్‌క్లబ్ కార్యవర్గం కుటుంబ సభ్యులతో కలిసి బతుకమ్మ ఆడారు. మంత్రి మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. బతుకమ్మను పేర్చే ప్రతి పువ్వులో ఔషధ గుణం ఉంటుందని, ప్రకృతిని కాపాడడమే కాకుండా వాటిని నిమజ్జనం చేయడం ద్వారా చెరువులు శుద్ధి అవుతాయన్నారు. బతుకమ్మను భావితరాలకు అందించాలని పిలుపునిచ్చారు. ప్రెస్‌క్లబ్ కుటుంబంతో బతుకమ్మ ఆడడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఎల్. వేణుగోపాల్ నాయుడు, ఉపాధ్యక్షులు సి.వనజ, కె. శ్రీకాంత్ రావు, సహాయ కార్యదర్శులు రమేశ్ వైట్ల, చిలుకూరి హరిప్రసాద్, కోశాధికారి ఎ. రాజేశ్, కార్యవర్గ సభ్యులు ఎ. పద్మావతి, మర్యాద రమాదేవి, ఎస్. ఉమాదేవి, బి. గోపరాజు, వి. బాపురావు, శ్రీనివాస్, వసంత్ పాల్గొన్నారు.

రాజేంద్రనగర్ ట్రాఫిక్‌పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఆదివారం బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కిరణ్, ఇతర మహిళా సిబ్బంది పాల్గొన్నారు.


రాజేంద్రనగర్ ట్రాఫిక్‌పోలీస్ స్టేషన్ కార్యాలయం ఆవరణలో బతుకమ్మ ఆడుతున్న సిబ్బంది

# సొంత ఖర్చులతో రోడ్డుకు మరమ్మతులు


మణికొండ సుందర గార్డెన్స్ ప్రాంతంలో గుంతలమయంగా మారిన రోడ్డుకు మరమ్మతులు చేస్తున్న నాయకులు, కాలనీ వాసులు

- సమస్య పరిష్కరించాలని ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పటించుకోని వైనం
- కాంగ్రెస్ పాలనలో అధికారులు పట్టించుకోవడంలేదని ఆవేదన
- కేసీఆర్ పాలనే బాగుండేదని కితాబు

మణికొండ, అక్టోబర్ 6: తమ ప్రాంతాల్లో సమస్యలను పరిష్కరించుకునేందుకు అందరం కలిసికట్టుగా ఉండాలని బీఆర్‌ఎస్ నాయకుడు సంగం శ్రీకాంత్ వెల్లడించారు. మణికొండ సుందర గార్డెన్స్ ప్రాంతంలో గుంతలమయంగా మారిన రోడ్ల కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారు. దీంతో సమస్యను పరిష్కరించాలని ముతంగి లక్ష్మయ్య, యాలాల కిరణ్, జైరాం, ఈదులకంటి మహేశ్, ఎల్లస్వామిల ఆధ్వర్యంలో పలుమార్లు మణికొండ మున్సిపాలిటీ ప్రజాప్రతినిధులను, అయినా ఏ ఒక్కరు స్పందించకుండా చోద్యం చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అధికారులు పట్టించుకొన్న పాపాన పోడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత కేసీర్ సీఎంగా ఉన్నప్పుడే బాగుండేనని స్థానికులు తెలిపారు. వాహనాదారులు, ప్రజలు తరచు ప్రమాదాలకు గురవుతున్నా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చివరకు చేసేది ఏమీలేక ఆదివారం కాలనీ వాసులతో కలిసి తమ సొంత నిధులను సమకూర్చుకోని గోతుల మయంగా మారిన రోడ్లకు మరమ్మతులు చేసి గోతులను పూడ్చి వేశారు. ఈ సందర్భంగా సంగం శ్రీకాంత్ మాట్లాడుతూ అధికారులకు సమస్యలను వివరిస్తే తమకేమి పట్టన్నట్లు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అధికారులు ఇష్టారీతిగ వ్యవహరిస్తున్నారని ప్రజల సమస్యలను పట్టించుకున్న నాథుడులేడని అన్నారు. దీంతో స్థానిక నాయకులు, కాలనీ వాసులతో కలిసి గోతులమయమైన రోడ్లకు సొంత ఖర్చుతో మరమ్మతులు చేయించామన్నారు. రానున్న రోజుల్లో సైతం కాలనీ వాసులంతా ఐక్యంగా ఉంటూ తమ సమస్యల పరిష్కారానికి కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీల వాసులు పాల్గొన్నారు.

## రవిని కలిసిన రవిశేఖర్‌రెడ్డి


ఎంపీ మల్లు రవికి బొకే అంజేస్తున్న రవిశేఖర్‌రెడ్డి

వెంగళరావునగర్, అక్టోబర్ 6: తెలంగాణ రాష్ట్ర ఎంపీల ఫోరమ్ కన్వీనర్‌గా ఎంపికైన నగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవిని ఆయన నివాసంలో కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరమ్ జాతీయ కార్యదర్శి పీవీ రవిశేఖర్ రెడ్డి ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు.

## యువతిపట్ల అసభ్య ప్రవర్తన

బంజారాహిల్స్, అక్టోబర్ 6: నర్సింగ్ విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించిన యువకుడిపై జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. శ్రీనగర్ కాలనీ సమీపంలోని యూసుఫ్‌గూడలో నివాసం ఉంటున్న యువతి (27) ఎంఎస్‌సీ నర్సింగ్ చదువుతోంది. నాలుగురోజుల క్రితం ఆమె ఇంటికి సోదరుడి వరసయ్యే దూరపు బంధువు అనీశ్ వచ్చాడు. ఇల్లు చూపిస్తున్న క్రమంలో వెనకనుంచి వచ్చిన అనీశ్ యువతిని అసభ్యకరంగా పట్టుకున్నాడు. దీంతో షాక్‌కు గురైన యువతి అతడిపై ఆగ్రహం వ్యక్తం చేయగా అక్కడినుంచి వెళ్లిపోయాడు. ఈ మేరకు బాధితురాలు ఆదివారం జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా బీఎన్‌ఎస్ 75,79 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

**PUBLIC NOTICE**

It is hereby informed to the General Public that my client Sri. Tunga Prabhakara Reddy S/o. Late T. Purushotham Reddy R/o. Sai Valmiki Nagar, Bhairagiguda Village, Hyderabad - 500089, has lost original Sale Deeds vide document Nos. 15607 of 2005 dt: 18-11-2005 (which is in the name of my client), Document No.15604 of 2005 dt: 18-11-2005, Document No.15605 of 2005 dt: 18-11-2005 (which are in the name of my client's wife Late Pushpaleela Mula W/o. Tunga Prabhakara Reddy) and Document No.15606 of 2005 dt: 18-11-2005 (which is in the name of my client's daughter Trinitha T.Reddy D/o.Tunga Prabhakara Reddy) All were registered at S.R.O. Medchal, while white washing to his house he came to know that when my client intended to obtain Photostat copies of above said sale deeds on 15-09-2024, and inspite of his best efforts he is unable to trace it and it is lost beyond recovery, in case if it is traced out the above said Sale Deeds by any person, it should be handed over to me or my client. If anybody will misuse the above said sale deeds, they are liable for punishment as per law.

Sd/- **G.SRINIVAS RAO**
ADVOCATE
R/o. H.No.2-58, Near Railway Station, Gowdavelly Village, Medchal Mandal, Medchal - Malkajgiri District, Telangana State,
**Mobile No.8247470027**

# భక్తిశ్రద్ధలతో దేవీ నవరాత్రులు


కిస్మత్‌పూర్‌లో అమ్మవారికి పూజల అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న కార్పొరేటర్ గోకరి శ్రీలతసురేశ్‌గౌడ్ తదితరులు


శ్రీ గాయత్రీదేవిగా పెద్దమ్మతల్లి అమ్మవారు


ఎర్రగడ్డ జనప్రియ టౌన్‌షిప్ మండపంలో అమ్మవారి సన్నిధిలో కాలనీ మహిళలు


బోయబస్తీలో అన్నదానం చేస్తున్న మన్నెగోవర్ధన్‌రెడ్డి

బండ్లగూడ, అక్టోబర్ 6: దేవీశరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కిస్మత్‌పూర్ దుర్గామాత ఆలయంలో పూజలు నిర్వహించారు. కార్పొరేషన్ 18వ డివిజన్ కార్పొరేటర్ గోకరి శ్రీలతసురేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పూజల్లో రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్, మాజీ ఎంపీపీ మల్లేశ్‌ముదిరాజ్, మాజీ మేయర్ మహేందర్‌గౌడ్, కార్పొరేటర్ సాగర్‌గౌడ్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు జగదీశ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజునాయక్, నాయకులు గోకరి జగదీశ్వర్ గౌడ్, సంగారెడ్డి, శేఖర్‌ముదిరాజ్, అంతారం నరేశ్, చేగూరి రాజు, సుమన్‌గౌడ్, భుజంగ రావు, రవీందర్, చేగూరి కుమార్, హెచ్. రాజు, కాలనీల అధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు.

ఎర్రగడ్డ : దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు ఆదివారం భక్తులకు అన్నపూర్ణ దేవి అలంకరణతో దర్శనమిచ్చారు. ఎర్రగడ్డ జనప్రియ మెట్రో పోలిస్ టౌన్‌షిప్ ప్రాంగణంలో ఉత్సవకమిటీ, యూత్ కమిటీ, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌ల ఆధ్వర్యంలో నవరాత్రి వేడుకలు ఘనంగా కొనసాగుతున్నాయి. సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏకే ఖాన్, కార్యదర్శి వీరభద్రరావు తదితరులు ప్రత్యేక పూజలకు హాజరయ్యారు.

బంజారాహిల్స్ : జూబ్లీహిల్స్‌లోని శ్రీ పెద్దమ్మతల్లి ఆదివారం శ్రీ గాయత్రీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు.

హిమాయత్‌నగర్ : బోయబస్తీలో అమ్మవారిని బీఆర్‌ఎస్ ఖైరతాబాద్ నియోజకవర్గం ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పార్టీ హిమాయత్‌నగర్ డివిజన్ కార్య నిర్వాహక అధ్యక్షుడు డి.రాజేందర్‌కుమార్, ఉపాధ్యక్షుడు కృష్ణయాదవ్, నేతలు చింటు, నవీన్ పాల్గొన్నారు.


ఎర్రగడ్డ : బోరబండ హరిహర క్షేత్ర ప్రాంగణంలో పూజలో పాల్గొన్న భక్తులు